# నీవు ఇక్కడ ఎందుకున్నావు?

## (కీర్తనలనుండి భక్తి భావన)

*ఆరాధనపై "O Worship the King" లేక "Holy, Holy, Holy" (శుద్ధి, శుద్ధి, శుద్ధి) ప్రారంభ ప్రార్థన.*

### పరిచయం

ఆరాధననుండి కీర్తనల గ్రంథాన్ని వేరుచేయలేం. కీర్తనలలో చాలమట్టుకు బహిరంగ, రహస్య భక్తి భావనల్లో ఉపయోగకరంగా వ్రాయబడ్డాయి. కీర్తనల గ్రంథాన్ని యూదుల పాటల పుస్తకంగా తలంచవచ్చు. ఈ కీర్తనల్లో కొన్నింటిని ఆది క్రైస్తవులు పాడినట్టున్నారు (ఎఫెసీ. 5:19; కొలస్సీ. 3:16; 1 కొరింథీ. 14:26), మరియు వాటిలో కొన్నింటిని ఇప్పుడు కూడా మనం పాడతాం (కీర్తనలు 19, 23, మన పుస్తకాల్లో కొన్ని పాటలు వాటిని ఆధారంగా చేసికొని వ్రాయబడినవి కూడా ఉన్నాయి). మన భక్తి కూడికను[1] ఆరంభించుకున్నప్పుడు కీర్తనల్లోనుండి ఒకటి రెండు స్తుతి గీతాలు పాడతాం; ఆరాధనపై పాఠానికి కీర్తనల గ్రంథానికి వెళ్లతాం.

*"Hallelujah, Praise Jehovah" వంటి స్తుతి గీతాన్ని పాడతాం.*

### కొందరు స్తుతి చెల్లించడానికి ఆరాధనకు వస్తారు

మనం కీర్తనల గ్రంథానికి వెళ్లితే మనలను బలంగా తాకే ఒక విషయమేమంటే – పలురకాలైన ఉద్వేగాలు అందులో బయలుపరచబడతాయి. దేవుని సముఖానికి వచ్చుటలో మనిషికి అనేక రకాలైన కారణాలు ఉంటాయి. ఆరాధనలోను, పలువిధములైన ఉద్వేగాలు ఉంటాయి.

సంఘంలో మనం ఒక దరికి మొగ్గుతాం. నేను బాలుడుగా ఉన్నప్పుడు, ఆరాధనకు వెళ్లడం భూస్థాపనకు వెళ్లడం లాంటిది అని చెప్పేవారు (["ప్రభురాత్రి భోజనంలో] యిక్కడ ప్రభువు యొక్క శరీరముంది"). అందువలన, శ్రేష్ఠమైన సూటు వేసికొని బహు నిశ్శబ్దంగా కూర్చోవాలని మాకు నేర్పారు. ఆరాధనంటే ఉత్సవం. మనం సంతోషంగా ఉండాలని (అవసరమైతే శబ్దం చేయాలని) నేడు చెప్తున్నారు. ఏదియెలాగున్నా, వాస్తవమేమంటే, ఆరాధనకు వచ్చే ప్రతివారు ఏడ్చేలా ఫీలవ్వరు, లేక ప్రతివారు నవ్వుతూ (ఉత్సవంలా) రారు. తమ హృదయంలో ఉన్న దానితో అనేకులు దేవుని సముఖానికి వస్తారు. ఆరాధించడంలో న్యాయబద్ధమైన రకరకాలైన కారణాలతో వస్తారన్న సంగతిని గుర్తించాలి – మన కార్యక్రమాలలో వాటిని అనుమతించాలి.

ఉదాహరణకు, కొందరు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి వస్తారు. కీర్తన

103 దానికి మంచి ఉదాహరణగా ఉంటుంది. కీర్తన 103 సంపూర్తిగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించడంగానే ఉండిపోయింది. ఆ కీర్తన రచయిత దేవుని ఏమియూ అడగడం లేదు. అయితే తనకు చేయబడిన "ఉపకారాలను లెక్కించుతున్నాడు." మూడు రకాలైన దీవెనల కొరకు దేవా, నీకు "స్తుతులు" అని చెప్పుతున్నాడు: (1) ఆ వ్యక్తికి దేవుడనుగ్రహించిన ఆశీర్వాదములు, (2) తన ప్రజలకు దేవుడనుగ్రహించిన ఆశీర్వాదములు, (3) మనుష్యులందరికి దేవుడనుగ్రహించిన ఆశీర్వాదములు. అందరూ దేవుని స్తుతించ వలసినదిగా అందరినీ కోరారు. ఇది ఉత్సవం!

*లేఖన పఠనం: కీర్తన 103:1–14*
*కృతజ్ఞతాస్తులు చెల్లించు పాట: "యెహోవాను గానము చేసెదము ఏకముగా" అనేలాటి పాట.*

## కొందరు క్షమాపణను కోరి ఆరాధింప వస్తారు

తమ దీవెనలను లెక్కించడానికైనా అందరు రారు. వారు రావడానికి వేరే కారణాలుంటాయి. కీర్తన 51లో దావీదువలె కొందరు క్షమాపణ కొరకు వస్తారు. వారు పాపం చేశారు, దోషం వారిని చీల్చివేస్తుంది. దేవుడు తిరిగి వారిని అంగీకరిస్తాడన్న సంగతిని వారు ఎరగాలి. వారు తిరిగి ఎలా పునరుద్ధరింపబడతారో తెలిసికోవాలి.

"ఆ మనుష్యుడవు నీవే"నని నాతాను చెప్పిన తరువాత (2 సమూ. 12:7), కీర్తన 51 వ్రాయబడింది. ఆ కీర్తనలో దావీదు (1) క్షమాపణ కొరకును, (2) పునరుద్ధరణ కొరకును (అంటే, దేవునితో సరియైన బాంధవ్యానికి పునరుద్ధరింపబడడానికిని), మరియు (3) ఆరాధనలో అంగీకరింపబడడానికిని మనవి చేస్తున్నాడు.

*చదివే లేఖన భాగం: కీర్తన 51:1–3, 9–12*
*క్షమాపణ మీద పాట: "ఉన్నపాటున వచ్చుచున్నాను నీ పాద సన్నిధికో" రక్షకా వంటి పాట.*

## నిరాశపరచబడినందున కొందరు ఆరాధనకు వస్తారు

వచ్చేవారిలో కొందరు నిరాశ చెందినవారు, సమస్యలు మనలను ఆవరించి యున్నప్పుడు కష్టములను సూచించే అనేక కీర్తనలున్నాయి. కీర్తనలు 42, 43 వీటికి ఉదాహరణలుగా ఉంటాయి. కీర్తనలు 42, 43 కలిసిపోతాయి. ఆ రెండింటిని కలిపి మనం చూస్తే, కీర్తన రచయిత నిరాశను మూడు విధాలుగా కనుపర్చుతున్నాడు: (1) దేవుడు దూరమైనందున తాను నిరుత్సాహంతో ఉన్నట్టు భావిస్తున్నాడు. (2) సమస్యలు అతని జీవితాన్ని ముంచివేసినట్టు నిరాశలో ఉన్నాడు. (3) అతని శత్రువులు అతని మీద తప్పుడు నిందలు మోపుతున్నందున నిస్సహాయుడై ఉన్నాడు. ఈ రచయిత స్థితిని గూర్చిన కొన్ని విషయాలు చదువుదాం.

*లేఖనపు పాఠ్య భాగం: కీర్తన. 42:1-5*
*ప్రోత్సాహకరమైన పాట: "లెమ్ము తేజరిల్లుము నీకు వెలుగు వచ్చియున్నది" వంటి పాట*
*ప్రార్థన.*

## చింత కలిగినందున కొందరు ఆరాధనకు వస్తారు

ఆరాధనకు వచ్చే కొందరు చింతకలిగి, దుఃఖముతో నిండియున్నందున వస్తారు. దానికి ఉదాహరణ కీర్తన 22. ఈ గొప్ప కీర్తన ప్రభువైన యేసు సిలువను మన మనస్సులకు తెస్తుంది. అయితే అసలు తన బాధలను కీర్తన రచయిత దేవుని యెదుట కుమ్మరిస్తున్నాడు. దేవుడు చేయి విడిచిపెట్టిన భావంతో కీర్తన ఆరంభమౌతుంది. రచయిత వ్యాధితోను, శత్రువులచే బాధింపబడుతూ ఉన్నట్టున్నాడు. ఏదియెలాగున్నా, ఆ కీర్తన చివరి భాగం విజయ గీతమైయుంది. స్వభావంలో యిలాటి మార్పును తెచ్చింది ఏది? దేవుని ప్రేమ విశ్వాస్యతలను గూర్చిన సందేశం రచయితకు ఒకవేళ జ్ఞాపకం వచ్చిందేమో. మన ఆరాధనా కార్యక్రమాలు దయను ప్రోత్సాహమును పొందదగినవిగా ఉండ నిరీక్షిస్తున్నాను. ఈ విధంగా జనులను మేలైన మానసిక స్థితిలో పంపవచ్చు.

*లేఖనపు పాఠ్య భాగం: కీర్తన. 22:1, 6-8, 14, 15, 22.*
*దేవుని యొక్కయు లేక క్రీస్తు ప్రభువు యొక్కయు సహాయ గీతం.*
*మనం దుఃఖములో ఉన్నప్పుడు - "దేవా వెంబడింతు నీ నామము జీవితేశ్వర నా జీవితాశ నీవే" లాంటి పాట.*

## కొందరు ఒంటరితనంగా ఉన్నందున ప్రార్థనకు వస్తారు

ఆరాధనకు వచ్చేవారిలో ఒంటరితనంగా ఉండేవారు కొందరు. ఒకప్పుడు దావీదు యిలా వ్రాశాడు: "నాయెడల జాలిపడువాడు ఒకడును లేడు" (కీర్తన. 142:4). మన ధ్యానం కొరకు 88వ కీర్తనను తీసికొందాం. కీర్తన 22 మొదటి భాగంలాటి పరిస్థితి యిక్కడ చిత్రింపబడింది. ఏదియెలాగున్నా, యిక్కడ మాత్రం రచయిత కుటుంబం, అతని స్నేహితులే అతన్ని విడిచిపెట్టారు. ఒంటరిగా ఉన్నట్టు భావించేకంటె చెడ్డవి తక్కువగా ఉంటాయి! మనకు దేవునియందును క్రీస్తునందును ఉన్న సహవాసాన్ని ఎరుకపరచి, దైనిక అవసరతలను తీర్చేదిగా మన ఆరాధనా కార్యక్రమం ఉండాలి.

*లేఖనపు పాఠ్యభాగం: కీర్తన. 88:1, 2, 8, 14-18.*
*మనకు సహాయం చేసేవారు లేనప్పుడు, దేవునినుండి లేక క్రీస్తు ప్రభువునుండి సహాయం కొరకు - "ఈ జీవిత ఈత ఈదలేకున్నాను నా చేయి పట్టుకో నా యేసునాధా"!*

## పగతో సతమతమౌతూ కొందరు ఆరాధనకు వస్తారు

చివరిగా, కొందరు పగతోను, పగ తీర్చుకోవాలనే హృదయాలోచనలతోను సతమతమౌతూ ఆరాధనకు వస్తారు. చాల కీర్తనలు ఈలాటి భావనను సూచిస్తాయి. ఈలాటి కీర్తనలకు ఒక ఉదాహరణను ఆలోచించుదాం: కీర్తన. 58. "దేవా, వారి నోటి పండ్లను విరుగగొట్టుము" అని అంటుంది (6 వ.)! కష్టతరమైన ఈలాటి కీర్తనలను వివరించడానికి సమయం చాలదు. రచయిత తానే ప్రతీకారం చేయడం లేదు. పగ తీర్చుకోమని అతడు దేవుని అడుగుతున్నాడు. "పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును" అని తెలియజేసిన ఆయన చేతుల్లో విషయాన్ని మనమందరం వదలాల్సిందే (రోమా 12:19). మన ఆరాధనా కార్యక్రమాలు సమస్తం దేవుని స్వాధీనంలో ఉన్నట్టు స్థిరపరచవలసినదే.

*లేఖన పాఠ్య భాగం: కీర్తన. 58:3–6*
*పాట దేవుని చేతికి సమస్తం అప్పగించడానికి సంబంధించినది.*
*"దేవుడే నా కాశ్రయంబు దివ్యమైన దుర్గము ..."*

## ముగింపు

కొందరు ఆరాధనకు వచ్చేది ఎందుకో పలు కారణాలను మనం చూచాం: కృతజ్ఞతలు చెల్లించడానికి, క్షమాపణ పొందడానికి, నిరాశలో ఉన్నందుకు, దుఃఖంలో ఉన్నందుకు, ఒంటరిగా ఉన్నందుకు, పగతో సతమతమౌతున్నందుకు – వస్తారు. ఆరాధనా కార్యక్రమాలను మనము నిర్వహించేటప్పుడు వీరందరిని మనం మనస్సులో పెట్టుకోవాలి. మనం ఆ చివరికో ఈ చివరికో మొగ్గడం మానాలి.

ఆరాధనను గూర్చి కీర్తన గ్రంథంలోనుండి మనం ఎంతగా తెలిసికోవచ్చో ఈ క్లుప్త సర్వే మూలంగా మనం ఒప్పింపబడ్డామని నిరీక్షిస్తున్నా. ఆరాధనకు నా ప్రియమైన కీర్తన 84. ఆ రచనలో: (1) తిరిగి దేవుని సన్నిధిలో ఉండ వాంఛగొనియున్నాడు, (2) ఆరాధననుండి కలిగే ఆనందాన్ని అతడు పొందగోరుతున్నాడు, (3) అలాటి అనుభవంలో నుండి కలిగే బలము పొందాలని ఆశపడుతున్నాడు. దేవుని సమీపించునప్పుడు మనకెట్టి స్వభావం కలిగియుండాలో అనే మహా ఘనమైన పాఠం కీర్తనల గ్రంథం నేర్పుతుంది. కీర్తన 84నుండి కొన్ని వచనాలను చదువు. కీర్తన రచయిత ఎంత తీవ్రంగా ఆరాధించ గోరుతున్నాడో శ్రద్ధగా ఆలకించు.

*లేఖన పాఠ్య భాగం: కీర్తన. 84:2, 4, 9–12*
*భక్తి ధ్యానాన్ని ముగించడానికి దేవునిపై గీతం: "స్తుతి, మహిమ, ఘనత, నీకే; నీవే మా రాజువు. హల్లెలూయా ..."*
*ఆహ్వానం.*


నీవు ఆరాధించడానికి సిద్ధంగా ఉన్నావా? ఆయన దృష్టిలో నీ జీవితం సరిగా లేకుంటే నీవు సిద్ధంగా లేవు.

*ఆహ్వానపు గీతం.*
*ముగింపు గీతం.*[2]
*ముగింపు ప్రార్థన.*

---

సూచనలు

[1]ఈ భక్తి ఆరాధన ఆదివారం సాయంత్రపు కార్యక్రమం కొరకు సిద్ధం చేయబడింది. ఆదివారం ఉదయం కొరకైతే ప్రభురాత్రి భోజనాన్ని చేర్చి దీన్ని కొంత మార్పు చేయవలసి యుంటుంది. [2]స్థానిక సంఘం డివోష్న్లకు ఉపయోగింప బడినప్పుడు, ప్రభురాత్రి భోజనానికి తగిన సహాయం ఏర్పాటు చేయవలసి ఉంటుంది పభువు దినాన.




**దావీదు సామ్రాజ్యం**